

# మనం

నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం | 7 | అక్టోబర్ | 2023 | పేజీలు : 9


## ఆత్యాధునిక సదుపాయాలతో గ్రంథాలయ నిర్మాణంః మంత్రి



**సూర్యాపేట అక్టోబర్ 06 మనం ప్రతినిధిః** పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న యువతి యువకులకు ఉపయోగ పడే విధంగా అన్ని వసతులతో ఆత్యాధునిక సదుపాయాలతో జిల్లా కేంద్రంలో గ్రంథాలయ నిర్మించనున్నట్లు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నూతన గ్రంథాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..... గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థులలో పఠనశక్తిని పెంపొందించేందుకు ఇవి ఎంతో ఉపయోగపడతాయని, దీనిని దృష్టిలో ఉంచుకుని శిధిలావస్థకు చేరుకున్న గ్రంథాలయానికి పూర్వవైభవాన్ని తెచ్చేందుకు రూ. 3 కోట్ల వ్యయంతో నిర్మాణ ం చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో చదువుకున్న అభ్యర్థులు పోటీ పరీక్షలు రాసిన 23 మంది..

# తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి హ్యాట్రిక్ విజయం

- ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12సీట్లు గెలుస్తాం – రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి

**హుజూర్‌నగర్(చింతలపాలెం),అక్టోబర్6,మనంన్యూస్ః**

తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడ లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందుతున్నాయని అధికారంలోకి రాబోయేది బీఆర్ఎస్ పార్టీనే అని హ్యాట్రిక్ విజయం సాధిస్తామని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. చింతలపాలెం మండలం బుగ్గమాధారంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మళ్ళీ విజయం సాధించాలని కోరుతూ నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మంత్రి జగదీష్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డితో కలిసి పాల్గొన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి మేళ్ళచెర్వు స్వయంభు శంభులింగేశ్వరస్వామి దేవాలయం వరకు బీఆర్ఎస్ కార్యకర్తలు ద్విచక్ర వాహనం ర్యాలీ నిర్వహించి ఘన స్వాగతం పలికారు. స్వయంభు శంభులింగేశ్వరస్వామి దేవాలయంలో మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి దంపతులు, బొల్లం మల్లయ్యయాదవ్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ.... అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్ళీ ఆశీర్వధించాలని ఆచరణ సాధ్యం కానీ హామీలతో కేవలం అధికారమే లక్ష్యంగా మాయమాటలు చెప్పుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12సీట్లు బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని ప్రతి గ్రామంలో 70సంవత్సరాలలో జరగని అభివృద్ధి సంక్షేమం బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం సీఎం కేసీఆర్ నేతృత్వంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. రైతుబంధు, రైతుభీమా, ఆసరా పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, వ్యవసాయానికి 24గంటల విద్యుత్, సాగు, త్రాగునీరు, బీసీ, దళిత బంధు పథకాలు, సబ్బండ వర్గాల ప్రజల కోసం, మహిళ సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో రూ. 3500కోట్ల రూపాయల నిధులతో ఎంతో అభివృద్ధి జరిగిందని ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో ఈ ప్రాంతాన్ని ఇంకా అభివృద్ధి చేస్తామన్నారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని మళ్ళీ భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. హుజూర్‌నగర్, కోదాడ ఎమ్మెల్యేలు శానంపూడి సైదిరెడ్డి, బొల్లం మల్లయ్యయాదవ్‌లు మాట్లాడుతూ.... ఉత్తమ్మ కుమార్‌రెడ్డి దంపతులకు పదవులు, అధికారమే కావాలని ప్రజల సంక్షేమ పట్టదన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎన్ని జిమ్మిక్కులు చేసిన కోదాడ,హుజూర్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి




జగదీష్‌రెడ్డి సమక్షంలో చింతలపాలెం, దొండపాడు, బుగ్గమాధారం గ్రామాలకు చెందిన 60కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యనాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం, మేళ్ళచెర్వు మండలాల ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ దే అధికారం

- కాంగ్రెస్ కార్యకర్తల జోలికొస్తే సహించేది లేదు
- నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- ఎంపీ ఉత్తమ్ సమక్షంలో భారీ చేరికలు

**హుజూర్‌నగర్,అక్టోబర్6,మనంన్యూస్ః** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వస్తుందని నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని 1వ వార్డు దద్దనాలచెర్వు కాలనీ నుండి 200ల కుటుంబాలు ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారందరికి పార్టీ కండువాలు కప్పిన అనంతరం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ..... హుజూర్‌నగర్ నియోజకవర్గంలో తన హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప బీఆర్ఎస్ హయాంలో జరిగింది ఏమి లేదన్నారు. పట్టణంలోని ఫణిగిరి రామస్వామి గుట్ట వద్ద గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్న తన హయాంలో దేవదాయ శాఖ నుండి భూమి సేకరించి 2300ఇండ్లను 80శాతం పూర్తిచేసానని బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10సంవత్సరాలు కావస్తున్న నేటికిని ఆ ఇండ్లు పూర్తి చేయకుండా అర్హులైన నిరుపేదలకు ఇవ్వకుండా ఇప్పుడు ఎన్నికల వస్తున్న వేల 1000మందికి ఇండ్లు ఇస్తామని దరఖాస్తు చేసుకోమని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ ప్రవైట్ భూములు, లే ఆవుట్ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయని అవినీతి అక్రమాలకు అడ్డగా మారిందని, గంజాయి దందా విచ్చలవిడిగా చేపడుతున్నారని వీటిపై ప్రశ్నిస్తే వారిపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుల అగడాలకు ప్రజలు వచ్చే ఎన్నికలలో అడ్డకట్టవేస్తారని కాంగ్రెస్ కార్యకర్తల జోలికొస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, దొంగరి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు కోతి సంపత్‌రెడ్డి, కస్తాల శ్రావన్‌కుమార్, తేజవత్ రాజానాయక్, కారెంగుల విజయవెంకటేశ్వర్లు, ఆదెర్ల శ్రీనివాస్‌రెడ్డి, కుక్కడపు మహేష్, కోలపూడి యోహాన్, శివయాదవ్, సులువ చంద్రశేఖర్,కోడి ఉపేందర్, చప్పిడి సావిత్రి, నందిగామ శ్రీనివాస్, పింగళి వీరాంజనేయులు, తమ్మిశెట్టి రాజా, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులుః మంత్రి



**సూర్యాపేట అక్టోబర్ 06 మనం ప్రతినిధిః** రాష్ట్రం సిద్ధించిన తర్వాత విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో సిఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఈ పథకం ద్వారా విద్యవస్థలో సమూలమైన మార్పులు జరిగాయని, డ్రాప్ ఔట్స్‌ను త గ్గించడమే కాక విద్యార్థులకు తల్లిలాగ అల్పహార పథకం ప్రవేశ పెట్టి దేశంలోనే మొట్టమొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలు ఏది అడిగిన అడకపోయిన సంక్షేమ పథకాలను అందరికి అందజేస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్ అని, కుటుంబ పెద్దగా ఉంటు తండ్రి వలె ఆలోచించి ఆ సంక్షేమ పథకాన్ని సిఎం కేసిఆర్ అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. సిఎం అల్పహారం పథకంతో విద్యార్థుల కడుపు నింపడమే కాక, పనులకు వెళ్లే లక్షలాది మంది తల్లులకు ఆసరాగా నిలిచామన్నారు. విద్యార్థులకు అందించే బ్రేక్ ఫాస్ట్‌లో పోషకాలతో నిండిన ఆహర పథార్థాలు ఉండి వారికి శరీరానికి కావాల్సిన ప్రోటిన్లు, విటమిన్లు సమృద్ధిగా అందుతాయన్నారు. పథకాన్ని అమలు చేసి అనంతరం మంత్రి విద్యార్థులతో కలిసి అల్పహారాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, అధనపు కలెక్టర్ ప్రయాంక, జిల్లాగ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, డీఈఓ ఆశోక్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కమీషనర్ రామాంజుల రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలి

**తిరుమలగిరి, అక్టోబర్06(మనం న్యూస్):** రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మందుల సామేలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తుంగతుర్తి ప్రాంతంలో 20 సంవత్సరాలుగా ఉద్యమంలో ఉండి కొట్లాడానని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులకు ద్రోహం చేసిందని తెలిపారు. రాష్ట్ర క్యాబినేట్లో మాదిగలకు స్థానం లేదని, కాళేశ్వరం ప్రాజెక్టులో కోట్ల రూపాయాల అవినీతి జరిగిందని చెప్పారు. దళిత బంధు, బీసీ బంధు పేరుతో కులాల మధ్య చిచ్చు పెట్టారని చెప్పారు. అన్ని కులాలకు లక్ష రూపాయాల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2018 ఎన్నికల ముందు రాష్ట్ర మంత్రి హరీష్‌రావు రుద్రమ్మదేవి, వెంపటి చెరువులను రిజర్వాయర్ చేస్తామని చెప్పి ఇప్పటి వరకు అతీగతి లేదని చెప్పారు. తెలంగాణ వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని ఆశపడిన నిరుద్యోగులకు నిరాశ మిగిలిందని, పేపర్ లీకేజీలతో నిరుద్యోగుల భవిష్యత్తు అందకారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి మాట మర్చిపోయి ఎన్నికల ముందు ఓట్ల కోసం కొత్త పథకాలతో ముందుకు వస్తున్నారని తెలిపారు. ఎన్నికల ముందుకు వస్తున్నారని తెలిపారు. ఎన్నికల ముందు



బీఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పున్నా మాయమాటలు నమ్మవద్దని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలకుర్తి రాజయ్య, అమరేందర్‌రెడ్డి, అంబేద్కర్, జుమ్మిలాల్, బందెల రవి, హఫీజ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# సరైన రోడ్డు మర్గానికి నోచుకోని ఆత్మకూర్(ఎస్) తహసిల్దార్ కార్యాలయం

.. వర్షం రాగానే పెద్ద పెద్ద గుంటలుగా ఏర్పడి, బురదమయంగా అధ్వానంగా
.. తయారైన కార్యాలయానికి వెళ్లే రోడ్డు



**ఆత్మకూర్(ఎస్), అక్టోబర్06(మనం న్యూస్):** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లే రోడ్డు పూర్తిగా బురదమయంగా ఉండటం తోటి నిత్యం తహసిల్దార్ కార్యాలయానికి మండల ప్రజలు, అధికారులు మరియు జిల్లా అధికారులు వారి యొక్క అవసరాల నిమిత్తం రాకపోకలు జరుపుతుంటారు. మెయిన్ రోడ్డు నుండి పోలీస్ స్టేషన్‌కి వెళ్లే దారి నుండి తహసిల్దార్ కార్యాలయానికి వేళ్లే దారి నుండి తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లే దారిలో మట్టి రోడ్డు ఉండడం వలన వర్షం రాగానే బురదమయంగా మారి, నీరు నిల్వ ఉండి పెద్ద పెద్ద గుంటలు ఏర్పడి తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా అధికారులు కూడా సరైన రోడ్డు లేక రోజు కార్యాలానికి వచ్చేటప్పుడు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కార్యాలయం ఆవరణలో పెద్ద పెద్ద గుంటలు ఏర్పడి నీరు నిల్వ ఉండటం తోటి అక్కడ దోమలు కూడా సంచరిస్తున్నాయి. ఎప్పుడు ఎటువంటి రోగాల బారిన పడతాము అని కార్యాలయానికి వచ్చే ప్రజలు మరియు అధికారులు ఆందోళన చెందుతున్నారు. తక్షణమే జిల్లా మంత్రివర్యులు మరియు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లడానికి నూతన రోడ్డు మంజూరు చేసి వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టేలా ఆదేశాలు ఇవ్వాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రారంభం

**హుజూర్‌నగర్, అక్టోబర్ 6, మనం న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వం పాఠశాల లో 1–10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం అందించే సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని శుక్రవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు పాఠశాలలో మౌలిక వసతులతో పాటు విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం అందించ డమే కాకుండా ఉదయం పూట అల్పాహారం పథకాన్ని సీఎం కేసీఆర్ చేపట్టారని విద్యార్థులు ప్రతి పాఠశాలకు వచ్చి చక్కటి అల్పాహారం తీసుకుని ఆరోగ్యం ఉండి మంచి లక్ష్యాలతో చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనర



వి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్లు, పాఠశాల హెచ్ఎం. మల్లెల ఉదయశ్రీ, కౌన్సిలర్లు దొంగరి మంగమ్మ, గుండా ఫణికుమారి, అట్లూరి మంజుల, కుంట ఉపేంద్ర, యరగాని గుర్వయ్య, ఒరుగంటి నాగేశ్వర్‌రావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభ పోస్టర్ల ఆవిష్కరణ

**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్06(మనం న్యూస్):** ఈనెల 8న ముదిరాజ్‌ల ఆత్మగౌరవసభ హలో ముదిరాజ్ చలో హైదరాబాద్ పోస్టర్లను శుక్రవారం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో ఎఫ్‌సీఎస్ చైర్మన్ మామిడి విజయకుమార్ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌ల ఆత్మ గౌరవ సభకు ముదిరాజ్‌లు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు మామిడి నవీన్, మేడబోయిన పవన్, చింతల రాజు, పోతుల విక్రం, సంకటబోయిన నాగరాజు, కృష్ణ, రమేష్, గణేష్, బంగారి, రాంమ్మూర్తి, భద్రయ్య, నాగయ్య, యాగయ్య, సంతోష్, సోమయ్య,





కిరణ్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆత్యాధునిక సదుపాయాలతో గ్రంథాలయ నిర్మాణం: మంత్రి

(మొదటిపేజీ తరువాయి)

కానిస్టేబుల్ ఉద్యోగాన్ని సాధించారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ఆత్యాధునిక సదుపాయాలతో గ్రంథాలయంలో సెంట్రల్ ఏసి, డిజిటల్ లైబ్రరీ సౌకర్యాన్ని అందుబాటులోకి తేనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ ప్రియాంకా, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, 26వ వార్డు కౌన్సిలర్ నిమ్మల స్రవంతి, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు



**తిరుమలగిరి, అక్టోబర్06(మనం న్యూస్):** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మున్సిపాలిటి వైస్ చైర్మన్ ఎస్. రఘునందనరెడ్డి, తహసిల్దార్ రమణారెడ్డి, మున్సిపల్ పాలిటి వైస్ చైర్మన్ రఘునందనరెడ్డి, తహసిల్దార్ రమణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, డాక్టర్ వందన, ఎంఈఓ ఐ. శాంతయ్య, పీఏసీఏ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, మున్సిపాలిటి కౌన్సలర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తుంగతుర్తిలో మాదిగలకే టికెట్ ఇవ్వాలి



**తిరుమలగిరి అక్టోబర్ 06 మనం న్యూస్:** తుంగతుర్తి నియోజకవర్గంలో ఎస్సీ రిజర్వ్‌డ్ వల్ల మాదిగలకే ప్రధాన పార్టీలు ఎమ్మెల్యే టికెట్‌ను ఇవ్వాలని ఎమ్మార్పిఎస్, ఎంఎస్పి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జ్ కందుకూరు సోమయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నియోజకవర్గంలో 50 నుండి 60 వేల ఓట్లు ఉంటాయని, మాలల ఓట్లు 16 నుండి 17వేలు మాత్రమే ఉంటాయని, దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రధాన పార్టీ జనబా దమాషా ప్రకారమే టికెట్ ను ఇవ్వాలని తెలిపారు. ఈ నియోజకవ ర్గ ప్రజలందరు మాదిగలకే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని అభిప్రాయ పడుతున్నట్లు పేర్కొన్నారు. మాదిగలను కాదని ఇతరులకు ఎమ్మెల్యే టికెట్ ఇస్తే సరైన గుణపాఠం చెబుతామన్నారు. ఈ సమావేశంలో నాయకులు కందుకూరి శ్రీను, పాల్వాయి బాలయ్య, బొజ్జ సైదులు, సునీల్, ప్రశాంత్, అంజయ్య, గంగరాజు, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరలు పంపిణి



**పెన్‌పహాడ్ అక్టోబర్ 06 మనం న్యూస్:** మండల పరిధిలోని అనంతారం గ్రామంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి మామిడి రేవతిలు మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం దసర పండుగ సందర్భంగా అందిస్తున్న చీరలను శుక్రవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ప్రతి సంవత్సరం సిఎం కేసిఆర్ రాష్ట్ర ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలను పంపిణి చేస్తు వస్తున్నారని, ప్రతి ఇంటిలో దసర కళను తీసుకురావాలనే ఉద్దేశ్యంతోనే ఈ చీరల పంపిణిని చేపడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రాజేష్, ఉపసర్పంచ్ మామిడి మైసయ్య, వార్డు సభ్యులు నాగార్జున, ఉపేందర్‌రెడ్డి, చెన్నరెడ్డి హనుమంతరెడ్డి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# జీ.ఓ 58 ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

**చింతపల్లి అక్టోబర్ 7(మనం న్యూస్):**
అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే జీ.ఓ 58 కింద దేవరకొండ నియోజకవర్గం పేదలకు మంజూరు చేసిన ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రవీంద్ర కుమార్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అర్హులైనా ప్రతి పేదవారికి ఇళ్ళ పట్టాలను పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మేలు చేసేందుకు తీసుకొచ్చిన జి.ఓ నెం.58, 59 పథకం ప్రభుత్వ స్థలంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న నివాసాలకు వారికి పూర్తి హక్కు కల్పించేందుకు, రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మేలు చేసేందుకు తీసుకొచ్చిన జి.ఓ నెం.58, 59 పథకం ద్వారా



ప్రభుత్వ స్థలంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న నివాసాలకు వారికే పూర్తి హక్కును ఈ జి.ఓ ల కల్పిస్తున్నదని ఆయన అన్నారు.ఈ పథకం ద్వారా శాశ్వత ఇళ్ళ పట్టాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిమర్ల శ్రీను యాదవ్,మేతరి అరుణ్, తహశీల్దార్ మొహమ్మద్ ష%శీ%శుద్దిన్,డిప్యూటీ ఎమ్మార్వో హర్షద్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ యాదయ్య,అధికారులు పాల్గొన్నారు.

# నేనావత్ ప్రవళిక కిషన్ నాయక్ ని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**చింతపల్లి అక్టోబర్ 7(మనం న్యూస్):**
కాంగ్రెస్ పార్టీ జాతీయ కాంగ్రెస్ కోఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్ తన నివాసంలో దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలుసి అబినందనలు తెలిపారు. అనంతరం నేనావత్ ప్రవళిక కిషన్ నాయక్ రానున్న అసెంబ్లీ ఎన్నికలలో ఏవిధంగా ముందుకు వేళ్ళాలి, కలిసి కట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ నీ గేలిపించుకొవాలనే విషయం పై సుదిర్గంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో చింతపల్లిఎంపీ ీ భవాని పవన్ కుమార్ గారు, పీఎపల్లిజెడ్పీటీసీ శోభారాణి %ఖుజ% రెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర



నాయకులు సంజీవరెడ్డి,జటావత్ హరి నాయక్, వెంకటేశ్వర్ రావు,గుండ్ల పల్లి నర్సింహ్మారెడ్డి,వెంకటయ్య,సక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ముదిరాజుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి

## – ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు పల్లా రమేష్ ముదిరాజ్

**మర్రిగూడ,సెప్టెంబర్ (మనం న్యూస్):**ఈ నెల 8 తారీకు ఆదివారం రోజున సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో చలో హైదరాబాద్ ముదిరాజుల ఆత్మగౌరవ సభకు కు ముదిరాజ్ సోదర్లు భారీగా తరలి రావాలని ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు పల్లా రమేష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పిలిస్తే రావడం కాదు తెలిస్తే రావాలి అనే శ్లోకాన్ని అందుకొని ప్రతి ఒక్క ముదిరాజు ముద్దుబిడ్డ సైనికులై లక్షలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల ముదిరాజ్ మహాసభ సీనియర్ సలహాదారుడు దాసరి గోపాల్ ముదిరాజ్ , మండల ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షుడు వనం యాదగిరి ముదిరాజ్ పాల్గొన్నారు.



# టియుడబ్ల్యూజేఐ జేయు నియోజకవర్గ సహాయ కార్యదర్శిగా నక్క శ్రీనివాస్

**నాంపల్లి, అక్టోబర్ 7 (మనం న్యూస్):**
నాంపల్లి మండలంలో నమస్తే తెలంగాణ రిపోర్టర్ గా పనిచేస్తున్న దామెర గ్రామానికి చెందిన నక్క శ్రీనివాస్ టీయూడబ్ల్యూజే ఐజేయు మునుగోడు నియోజకవర్గం సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి మధుసూదన్, మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు కేసాని శ్రీధర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపారు. జర్నలిస్టుల సమస్యలపై వాటి పరిష్కారాలకు కృషి చేస్తామన్నారు.



# బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన జడ్పిటిసి నారబోయిన స్వరూప రాణి-రవి ముదిరాజ్



**మునుగోడు అక్టోబర్ 06(మనం న్యూస్) :** మునుగోడు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం రోజున ఆడపడుచులందరికీ జిల్లా సాంఘిక సంక్షేమ స్థాయి సంఘ చైర్మన్ మునుగోడు జడ్పిటిసి నారబోయిన స్వరూప రాణి-రవి ముదిరాజ్ బతుకమ్మ చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ గారు బతుకమ్మ దసరా కానుకగా చీరలను అందించడం అభినందనీయమని కొనియాడారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో. ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ పందుల పవిత్ర శ్రీను, ఎంపీటీసీ బొడ్డు శ్రావణి నాగరాజు గౌడ్, ఈదనిర్మల శరత్ బాబు, గ్రామపంచాయతీ కార్యదర్శి మురళీమోహన్, మండల అధికారులు ఆర్ భాస్కర్, సుమలత, వార్డు మెంబర్లు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరల పంపిణీ



**గుండాల:** మండలంలోని గంగాపురం వంగాల అంబాల గ్రామాలలో శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరలను ఆయా గ్రామాల సర్పంచులు దారా సైదులు పాలఅబ్బులు వ్యాసభాసిరెడ్డి ఎంపిటిసి పొన్నగాని మహేష్ మహిళలకు అందజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సైదులు అంగన్వాడి బీబీకే ఆశ వర్కర్లు రేషన్ డీలర్లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి కృషి: ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్ఞానేశ్వరి



**చింతపల్లి, అక్టోబర్ 7 (మనం న్యూస్):**
అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి కృషి చేస్తానని ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్ఞానేశ్వరి పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం మోద్దులమల్లేపల్లి అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమం శుకరవారం నిర్వహించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వసంత, అయా అనూష, పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి అని రాస్తారోకో

**నాంపల్లి :** శుక్రవారం నాంపల్లి మండలం లో ఆశా వర్కర్ల పన్నెండవ రోజున సమ్మె సందర్భంగా లినాంపల్లి మండల కేంద్రంలో రాస్తారోకో గంటపాటు నిర్వహించారు బస్సులు ఆటోలు కార్లు చేయడం జరిగింది పోలీసులు వచ్చి అక్రమ అరెస్టు చేయడం జరిగింది సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ అనేక ప్రభుత్వ స్కీములలో సర్వే నిర్వహిస్తూ అనేక ఒత్తిడిలకు గురైతున్న ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం నిర్ణయించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని రిటర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని అర్హులైన వారికి సెకండ్ ఏఎన్ఎం ప్రమోషన్లు కల్పించాలని పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్య కల్పించాలని వెంటనే ప్రభుత్వ స్పందించి ఆశా వర్కర్స్ యూనియన్ తో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లిఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల అధ్యక్షురాలు రమావత్ కవిత, ఉపాధ్యక్షురాలు ఎదుళ్ళ కవిత, ప్రధాన కార్యదర్శి మెగావత్ సునీత, జిల్లా కమిటీ సభ్యులు కోరె లలిత, మమత, సునీత, లక్ష్మమ్మ, విజయలక్ష్మి అందాలు సైదమ్మ అనిత రాధిక నాగమ్మ భాగ్యమ్మ నీలిమ రేణుక సైదమ్మ పద్మ రజిత అంజమ్మ,తదితరులు పాల్గొన్నారు.





# కోదాడ కు రెండు కోర్టులు మంజూరు

**కోదాడ, అక్టోబర్ 06మనం న్యూస్:** సూర్యాపేట జిల్లా కోదాడ కు ప్రస్తుతమున్న 2 కోర్టులకు అదనంగా మరో 2 కోర్టులు మంజూరయ్యాయి.ఈ మేరకు న్యాయ శాఖ నుండి శుక్రవారం జీ ఓ 60 ను వెలువరించారు.రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 59 నూతన కోర్టులు ఏర్పాటు చేస్తుండగా కోదాడ లో ప్రస్తుతమున్న 2 కోర్టులకు అదనంగా మరో 2 కోర్టులు ఏర్పాటు కానున్నాయి.ప్రస్తుతం కోదాడ లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి,అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు లు వుండగా,తాజాగా సీనియర్ సివిల్ జడ్జి,2 అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు మంజూరయ్యాయి.కోదాడ కు నూతనంగా 2 కోర్టుల మంజూరు పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవబత్తిని నాగార్జున రావు,సెక్రటరీ సాధు శరత్ బాబు, సాంఘ్యవంగ న భ్యులు, సీ నియర్ , జూ నియర్ న్యాయవాదులు తమ హర్షం వ్యక్తం చేశారు.కోర్టు ఆవరణలో న్యాయవాదులు స్వీట్లు పంచుకొని హర్షం వ్యక్తం చేశారు.కొత్త కోర్టుల ఏర్పాటు తో నియోజకవర్గ ప్రజలకు, కక్షి దారులకు ప్రయోజనకరంగా ఉంటుందని వారు అన్నారు.నూతన కోర్టుల ఏర్పాటు లో కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి ల సహకారం మరువలేనిదని అన్నారు.వారి కృషి వల్లనే కోదాడ లో నూతన కోర్టుల ఏర్పాటు జరుగుతున్నదని ఇందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.త్వరలోనే కోర్టుల ప్రారంభానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్

**మునుగోడు అక్టోబర్ 06(మనం న్యూస్):** మునుగోడు మండల కేంద్రంలోని పలు గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ చేతుల మీదుగా మహిళలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ గారు చేపట్టిన బతుకమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం దసరా కానుకగా అందించడం అభినందనీయమని అన్నారు. మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, ఎంపీటీసీ ఈద నిర్మల శరత్ బాబు, సర్పంచ్ జక్కల శ్రీను, మండల అధికారులు ఎంపీడీవో ఆర్ భాస్కర్, సుమలత గ్రామపంచాయతీ కార్యదర్శి శ్వేత, ఆ గ్రామాల సర్పంచులు వార్డు మెంబర్లు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# స్వాగతం పలకడానికి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**చిట్యాల, అక్టోబర్ 06 (మనం న్యూస్ ):** వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయిన తర్వాత మొదటిసారి నకిరేకల్ నియోజక వర్గానికి విచ్చేయుచున్న భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి, నకిరేకల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం కు స్వాగతం పలకడానికి చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామం నుండి చిట్యాల పట్టణం కు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లిన వారిలో గ్రామ శాఖ అధ్యక్షుడు చికిలం మెట్ల సైదులు, ఏరుకొండ నరసింహ, జోగు చంద్రమౌళి,గోపగోని వెంకన్న, గట్టోజు గిరిబాబు, చికిలం మెట్ల పెద్దులు, పాముసుగుల్ల వెంకన్న, పాలకూరి అంజయ్య, చెరుకుపల్లి రమేష్, తస్నీరు బిక్షం, షేక్ సలీం, జోగు నరసింహ, నకరికంటి నరేష్, చెరుకుపల్లి సుమన్, జంపాల వినయ్ వర్మ, బైరు వెంకన్న, బైరు నరసింహ పాల్గొన్నారు.



# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ.. సర్పంచి దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి



**వేములపల్లి,అక్టోబర్ 6( మనం న్యూస్ ):** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మని ప్రతి ఆడపడుచుకు అండగా సీఎం కేసీఆర్ నిలుస్తున్నారని సర్పంచి దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి కొనియాడారు. శుక్రవారం మండలంలోని రావులపెంట గ్రామంలో బతుకమ్మ చీరలను ఎంపీటీసీ నంద్యాల శ్రీరామ్ రెడ్డి, ఉప సర్పంచ్ త్రి సైదులు చేతుల మీదుగా బతుకమ్మ చీరలను గ్రామపంచాయతీ కార్యాలయంలో పంపిణీ చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ సాంస్కృతి సంప్రదాయం గౌరవిస్తూ, తెలంగాణ ఆడపడుచులకు ఎంతో ప్రాముఖ్యత కలిగిన బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలందరికీ బతుకమ్మ కానుకగా ప్రతి ఏట ప్రతిష్టాత్మంగా చీరలను పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు.18 సంవత్సరాలు నిండిన ఆడపిల్లలు అందరికీ బతుకమ్మ చీరలు అందిస్తామన్నారు. ప్రత్యేక రాష్ట్రంలో బతుకమ్మ పండుగకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించిందన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కందుల నాగిరెడ్డి,పంచాయతీ సెక్రెటరీ రాంరెడ్డి,వార్డు మెంబర్లు శీలం సైదులు,రేవెల్లి రామచంద్రు, వంగాల సంజీవచారి,బరిగల బిక్షం,యాట సైదులు,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల యూనిట్లు పంపిణీ చేసిన ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్

**మునుగోడు అక్టోబర్ 06(మనం న్యూస్):** మునుగోడు మండల కేంద్రంలోని



ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం శుక్రవారం రోజునా లక్ష్మీదేవిగూడెం గ్రామానికి చెందిన గొల్ల కురుమల లబ్ధిదారులకు ప్రభుత్వం అందించిన గొర్రెల యూనిట్లను ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ గారు చేపట్టిన గొల్ల కురుమలకు అందిస్తున్న గొర్రెల యూనిట్లను సంక్షేమ పథకాలను అభివృద్ధి పథకంలో నడిపిస్తున్నాయని కొనియాడారు. లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో. ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి, జూనియర్ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, ఉప సర్పంచ్ పందుల పవిత్ర శ్రీను, రావిరాల కుమారస్వామి, కొంపల్లి వెంకన్న, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి వినతి పత్రం అందజేసిన మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్

**చిట్యాల, అక్టోబర్06 (మనం న్యూస్):** చిట్యాల మండల మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (సిఐటియు) .ఆధ్వర్యంలో సమ్మె డిమాండ్ వినతి పత్రాన్ని కోమటిరెడ్డి వెంకటరెడ్డి భువనగిరి పార్లమెంట్ సభ్యులు కి సిఐటియు నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ నాయకురాళ్లు మేడి హంస, నోముల విజయ, ఆవుల అనసూయ, దూదలఅలివేలు, అంతటి పద్మ అందజేయడం జరిగింది.

# ఎన్నికల నిర్వహణకు సిద్దంగా ఉండాలి

- అక్రమ రవాణా,ప్రలోభాలకు నిరోధించడం పై దృష్టి పెట్టాలి.
- బార్డర్ చెక్ పోస్ట్ లలో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలి.
- సమాచార వనరులను బలోపేతం చేసుకోవాలి:ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ ఐపీఎస్.



**కోదాడ,అక్టోబర్ 06 మనం న్యూస్:** త్వరలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు 2023 కు సంబంధించి ఈరోజు జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఐపీఎస్ కోదాడ డిఎస్పీ కార్యాలయం నందు కోదాడ సబ్ డివిజనల్ పోలీస్ అధికారులు సిబ్బందితో ఎన్నికల సమాయత్తం సమావేశాన్ని నిర్వహించడం జరిగినది.ఈ సమావేశం నందు ఎన్నికల నియమావళి అమలు చేయడంలో పోలీస్ శాఖ తీసుకోవాల్సిన వ్యూహాలు,ముందస్తు ప్రణాళిక గురించి చర్చించి సిబ్బందికి పలు అంశాలపై సూచనలు సలహాలను ఎస్పీ అందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్రంలో భారత ఎన్నికల బృందం పర్యటన సందర్భంగా ఎన్నికల నిర్వహణపై ప్రాచుర్యం సంతరించుకున్నదని, జిల్లాలో ఎన్నికల నియమావళి అమలు చేయడం ఎన్నికల నిర్వహణకు సంబంధించి సిద్ధంగా ఉండాలని తెలిపారు.ముఖ్యంగా అక్రమ రవాణాను అడ్డుకోవాలని మద్యం,గుడుంబా,గంజాయి,డబ్బు మార్పిడి,డబ్బు రవాణా,ఇతర విలువైన వస్తువుల రవాణా జరగకుండా చేయడం,ఎన్నికల్లో ప్రలోభాలకు,ఉచిత బహుమతులను నిరోధించాలని అని కొరినారు.స్థానికంగా గ్రామాలలో పరిస్థితులను గమనిస్తూ ఉండాలని అన్నారు.దీనికిగాను పోలీస్ సిబ్బంది ప్రత్యేకమైన వ్యూహం మరియు ముందస్తుప్రణాళికను అమలు చేయాలని సూచించారు.ముఖ్యంగా కృష్ణపట్టి ప్రాంతం మేళ్లచెరువు చింతలపాలెం మఠంపల్లి పాలకవీడు మండలాల నుండి నకిలీ మద్యం,గుడుంబా,నగదు,రవాణా జరగకుండా,ఇతరత్రా విలువైన వస్తువులు నిరోధించడం కోసం తనిఖీలను ముమ్మరం చేయాలని కోరినారు.ఇతర రాష్ట్రాల నుండి పెద్దమొత్తంలో డబ్బు,బంగారం మొదలగు అక్రమ రవాణా జరగకుండా సంచారం సేకరించాలని,సమాచార వనరులను బలోపేతం చేసుకోవాలని సూచించారు.అనంతరం కోదాడ రూరల్ పరిధిలో గల రామాపురం ఎక్స్ రోడ్డు వద్ద తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల సరిహద్దు చెక్పోస్ట్ ను పరిశీలించి వాహనాల తనిఖీలను పరిశీలించారు. వాహనాల తనిఖీలు అప్రమత్తంగా చేయాలని కోరారు.ఈ సమావేశం నందు కోదాడ సబ్ డివిజన్ డిఎస్పి ప్రకాష్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజేష్,ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ మహేష్,సీఐ లు రాము,వీర రాఘవులు,రామకృష్ణా రెడ్డి, ఎస్సైలు పాల్గొన్నారు.

# వేతనాలు, పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు సమ్మె కొనసాగింపు

- కొత్త మెనుకు బడ్జెట్ కేటాయించాలని మునుగోడుఎమ్మెల్యేకు వినతి పత్రం
- సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేను నిలదీసిన మధ్యాహ్న భోజన కార్మికులు



**చండూరు –అక్టోబర్ 6 (మనం న్యూస్) :** తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెండింగ్ లో ఉన్న బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనుంజయ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చండూరు మండలం కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరుకుంది. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు . పరిష్కరించాలని కోరుతూ బంగారుగడ్డ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన అల్పాహార పథకానికి హాజరైన మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మధ్యాహ్న భోజన కార్మికులు వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా గౌరవ ముఖ్యమంత్రి వేతనం పెంచుతున్నట్లు ప్రకటించారు అవి ఇప్పటివరకు కార్మికుల ఖాతాలో జమ కాలేదని అన్నారు. కొత్తగా విద్యార్థులకు ఉదయం పోషకాలతో కూడిన అల్పాహారం అందించడం సంతోషకరమని అన్నారు కానీ ఇప్పటికే కార్మికులు రాగి జావా కాసిపోస్తున్నారని దీనివలన అదనపు పని భారం ఉన్నప్పటికిని ఎలాంటి పారితోషకం ఇవ్వడం లేదు ఉదయం అల్పాహారం వలన కార్మికులు పాఠశాలకు ఉదయాన్నే రావలసి ఉంటుంది దీని వలన పని భారం పెరిగి సుమారు 10: గంటలు పని చేయవలసిన పరిస్థితి ఉంటుంది కాబట్టి ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనం నిర్ణయించి అమలు చేయాలని అన్నారు. కొత్తగా మేనుకు బడ్జెట్ కేటాయించాలని, ఇప్పటికే చేసిన పనికి బిల్లులు రాక అప్పులు తెచ్చి పెట్టలేక అనేక ఇబ్బందులకు అవమానాలకు గురవుతు, అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పెంచిన వేతనం ఏరియర్స్ తో సహా కలిపి చెల్లించాలని అన్నారు కార్మికులకు వంటకు సరిపడా గ్యాస్ను పూర్తిగా ఉచితంగా ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, కాటన్ దుస్తులు డ్రెస్ కోడ్ గా ఇవ్వాలని, ప్రభుత్వమే ప్రోసిడింగ్ ఆర్డర్స్ ఇచ్చి గుర్తింపు కార్డులను ఇవ్వాలని ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ మండల కార్యదర్శిముత్తవాని,మండల ఉపాధ్యక్షులుపల్లె కవిత,మండల కమిటీ సభ్యులులక్ష్మమ్మ,యాదమ్మ,మరియమ్మ,సీత యాదమ్మ,కమలమ్మ,ఇరిగి యాదమ్మ, కట్ట హిందూతదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

**త్రిపురారం, అక్టోబర్ 6 మనం న్యూస్:** త్రిపురారం మండల కేంద్రంలో లితెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల మినీ గురుకుల పాఠశాలలి లో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న లితెలంగాణ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ శ్రీ ఇస్లావత్ రాంచందర్ నాయక్ వారితోపాటు నిడమనూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాసరెడ్డి, అప్పలమ్మ గూడెం సర్పంచ్ సుశీల్ నాయక్, బిఆర్ఎస్ మండల ఎస్టి అధ్యక్షులు ఇస్లావత్ చందు నాయక్, రైతుబంధు సమితి జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, నగరి శ్రీనివాస్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మరియు టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా వినుభావే వినాయక నిమజ్జనం






**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 06(మనం న్యూస్) :** మున్సిపల్ కేంద్రంలోని వినోబాభావే యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నిమజ్జనం జరిగింది, 16 రోజులు పూజలు అందుకున్న మహా గణనాధుని లడ్డు 1,21,000 రూపాయలకు కేబీఆర్, కేటీఆర్ యువకులు సొంతం చేస్తున్నారు, ఈ కార్యక్రమంలో చెరుకు వెంకటేష్, కొండల్ రెడ్డి, జంపాల శివ, శ్రీహరి, రమేష్ ,శ్రీకాంత్, సుధీర్, సాయి, చింతల శివ, మోహన్, శ్రీను, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మేకల వెంకట్ ఆర్థిక సహాయం అందజేత



**త్రిపురారం, అక్టోబర్ 6 మనం న్యూస్:** త్రిపురారం మండలం నేడు దుగ్గేపల్లి గ్రామంలో మేకల శ్యాంసుందర్ (%జుశ% సర్పంచ్) కుమారుడు వెంకట్ , కందుల యల్లయ్య గారి కోడుకు సంతోష్ కు సర్జరి కావటంతో హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయ్యారు అని తెలుసుకొని ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి, వారికి 5000 రూపాయల ఆర్దిక సహాయం చెయ్యడం జరిగింది.

# రైతు పక్షపాతి సీఎం కేసీఆర్.. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి



**వేములపల్లి అక్టోబర్ 6 ( మనం న్యూస్ ):** అన్నదాతకు అండగా బీఆర్ఎస్ పార్టీ నిలుస్తుందని రైతుకు అండగా నిలుస్తూరైతు పక్షపాతిగా సీఎం కేసీఆర్ మారారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వానాకాలం సీజన్లో సాగర్ ఎడమ కాలువ కింద బోరు బావుల ద్వారా సాగు చేసిన వరి పంటలకు సరిపడ నీటి వసతి లేకపోవడంతో పంటపైర్లు ఎండిపోతున్నాయన్నారు. అట్టి పంటపైర్లు ఎండిపోయి రైతులు నష్టపోకుండా ఉండేందుకు గాను సీఎం కేసీఆర్ సాగర్ డ్యాం లో సరిపడ నీటి వసతి లేకపోయినప్పటికీ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎడమ కాలువకు నీటిని విడుదల చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. బి ఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ఆత్మహత్యలు ఆగిపోయాయని వ్యవసాయం లాభసాటిగా మారిందని ఆయన అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్టా మల్లేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్,నాయకులు మజ్జిగపు సుధాకర్ రెడ్డి, కాట్రగడ్డ రాజగోపాల్ రావు, మజ్జిగపు చినలింగారెడ్డి, ఎర్రబెల్లి చంటి, సైదిరెడ్డి, రాంబాబు, సునీల్, రమేష్,నవీన్,శివ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతాం : ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ,అక్టోబర్ 06మనం న్యూస్:** కోదాడ పట్టణాని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతాను అని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని 12,31,22 వార్డులో పూర్తి అయిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామాల, పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు. పట్టణాల్లో,గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తా అని ఆయన తెలిపారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న రైతు బంధు, రైతు బీమా,24 గంటల ఉచిత విద్యుత్ పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కోరారు. పేదింటి అడబిడ్డల పెండ్లి కోసం కల్యాలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం రూ. 1,00,116 ఆర్థిక సాయం అందజేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచేందుకు కేసీఆర్ కిట్స్ అందజేస్తున్నదని అన్నారు. ప్రతీ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చి మౌళికవసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,వార్డు కౌన్సిలర్లు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## సహకార బ్యాంకు నూతన శాఖ ప్రారంభం



**నల్గొండ -అక్టోబర్ 6 (మనం న్యూస్ ) :** నల్లగొండ దేవరకొండ రోడ్డులో కేంద్ర సహకార బ్యాంక్ శాఖను ప్రారంభించిన జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి,నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి డిసిసిబి అధ్యక్షులు గొంగడి మహేందర్రెడ్డి. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వై స్ ఛైర్మెన్ అబ్బగోని రమేష్, కనగల్ ఎంపీపీ కరీం పాషా జెడ్పిటిసి చిట్ల వెంకటేశం, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, ఆలకుంట నాగరత్నం రాజు, దోటి శ్రీనివాస్.. తో పాటు పలువురు సింగిల్ చైర్మన్లు డైరెక్టర్లు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమంలో ఎంపీపీ చింతా కవితా రాదారెడ్డి

**కోదాడ,అక్టోబర్ 06మనం న్యూస్:** మండల పరిధిలోని ద్వారకుంట,నల్లబండగూడెం ,రెడ్లకుంట,కూచిపూడి,కాపుగల్లు గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ఆడబిడ్డలకు చీరెలు పంపిణీ చేసిన ఎంపీపీ చింతా కవితా రాదారెడ్డి. ఈ సందర్భంగా ఎంపీపీ చింతా కవితా రాదారెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా ఏ నాయకుడు అందించని విధంగా సర్వమతాలను గౌరవిస్తూ సబ్బండ వర్గాలకు పండగ కావాలని తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులను తోబుట్టువుగా భావించి దసరా కానుకగా బతుకమ్మ చీరె సారె తో గౌరవిస్తున్న ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏకైక నాయకుడు మన సీఎం కేసీఆర్. అందరూ పువ్వులతో భగవంతుడికి పూజలు చేస్తే మనం మాత్రం ఆ పువ్వులకే పూజలు చేస్తాం అంత గొప్ప సాంప్రదాయం మన తెలంగాణ సొంతం. ఈ సందర్భంగా మహిళలందరినీ తన తోబుట్టువులుగా భావించి చీరె సారెతో గౌరవించి మనల్ని గుర్తించి గౌరవిస్తున్న మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి,అధినేత సీఎం కేసీఆర్ కి,నియోజకవర్గ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కి అండగా ఉండాలని వారికి నిండు మనసుతో దీవెనలు అందించాలని సబ్బండ వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా పని చేస్తున్న ప్రభుత్వానికి నాయకుడికి అండగా నిలవాలని తిరిగి మరలా వారి నాయకత్వాన్ని బలపరిచి మన ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకోవాలని ప్రతి ఒక్కరికీ దసరా శుభాకాంక్షలతో శుభం కలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్లెల రాణి,ఎంపీడీవో విజయ శ్రీ, సర్పంచులు శెట్టి సురేష్ నాయుడు,సాధినేని లీలా అప్పారావు,పిఎసిఎస్ చైర్మన్లు ముత్తవరపు రమేష్, నంబూరి సూర్యం,గ్రామశాఖ అధ్యక్షులు దాసరి వీరబాబు,మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జిల్లా బోసుబాబు,గద్దె నరేందర్, బూరెల కరుణాకర్, రాజమల్లు, పాలడుగు నాగరాజు, భీమాల బ్రహ్మం,వార్డు సభ్యులు కొండా సైదులు, వీరబాబు, రామనాథం, అంగన్వాడీ టీచర్లు ఉమాదేవి,దేవమని, పంచాయతీ కార్యదర్శులు నాగలక్ష్మి,వెంకట నారాయణ, జీవిత,నాగలక్ష్మి, పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

**భువనగిరి, అక్టోబర్ 6 (మనం న్యూస్):** భువనగిరి పట్టణ శ్రీరా%శీ%



నగర్ కాలనీకి చెందిన గాబు వెంకటేష్ అకస్మికంగా చనిపోవడం జరిగింది. విషయం తెలిసిన వెంటనే వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పోలిశెట్టి ఫౌండేషన్ ద్వారా పది వేల రూపాయలు మాజీ కౌన్సిలర్, జిల్లా గ్రంధాలయ డైరెక్టర్, పోలిశెట్టి అనిల్ కుమార్ మృతుని కుటుంబ సభ్యులు అయిన వారి అన్న గాబు ఉపేందర్ కు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. భవిష్యత్ లో వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమలో దినేష్ సాయి, అనిల్, నిఖిల్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి

**మునుగోడు అక్టోబర్ 06(మనం న్యూస్) :** మునుగోడు మండల పరిధిలోని పలివెల గ్రామానికి చెందిన గోసుకొండ నరసింహ శుక్రవారం రోజున అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి అందించిన ఆర్థిక సాయం 15,000/ రూపాయలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడు సూరిగి నరసింహ గౌడ్, ఎంపీటీసీ, బిమనపల్లి,సైదులు, మండలం యూత్ నాయకులు గోసుకొండ స్వామి, దిలీప్ పలివెల గ్రామ శాఖ, బాసరాజు యాదగిరి, చెరుకు శంకరయ్య, గుజ్జ ఈదాలు, నాగరాజు, మల్లికార్జున్,చిరంజీవి పలివెల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరు అజిత్, సాయి, భరత్, మల్లేష్, కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు పాల్గొనడం జరిగింది.



## కేటీఆర్ పర్యటన నేపథ్యంలో ఆఫీసర్లతో మీటింగ్..!



**మిర్యాలగూడ అక్టోబర్ 06 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్, ఐటీ మినిస్టర్ ఈ నెల 10వ తేదిన మిర్యాలగూడ నియోజకవర్గంలో పర్యటించనున్నది తెలిసిందే. కాగా శుక్రవారం స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో పలు శాఖల ఆఫీసర్లతో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు మీటింగ్ నిర్వహించారు. అదే విధంగా ప్రగతి నివేదన సభ, హెలిప్యాడ్ ల్యాండింగ్ స్థలాన్ని, వైకుంఠ దామ ప్రాంతాలను లోకల్ ఆఫీసర్లతో కలిసి పరిశీలించారు. అంతకు ముందు సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీం ను స్థానిక షాబ్ నగర్ ప్రభుత్వ స్కూల్లో ప్రారంభించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఆర్డీవో చెన్నయ్య, డీఎస్పీ వెంకట గిరి ఉన్నారు.

## కొత్త నందికొండలో బతుకమ్మ చీరల పంపిణీ

**అడవిదేవులపల్లి అక్టోబర్ 6: (మనం న్యూస్) :** మండల పరిధిలోని కొత్త నంది గ్రామ పంచాయతీలలో దసరా సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బతుకమ్మ చీరాల పంపిణీ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ రామావత్ బాలు నాయక్ పాల్గొని ఆయన చేతుల మీదుగా ఆడపడుచులకు చీరలపంపిణీ చేసినారు.. కార్యక్రమం లో ,కార్యదర్శి శారద, ఫీల్డ్అసిస్టెంట్, యూత్ లీడర్ మధు రాథోడ్, అంగన్వాడీ టీచర్లు , సైదా, నాగ, రమేష్,



# బుగ్గ మాదారం నుండి ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టిన సైదిరెడ్డి





**చింతలపాలెం మండలం సెప్టెంబర్ 6( మనం న్యూస్ )** :మాదారంలోని పంచపట్టాభిరామ స్వామి దేవాలయం సాక్షిగా ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టిన శానంపూడి సైదిరెడ్డి, ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్.హుజూర్ నగర్ నియోజకవర్గ మొత్తాన్ని అభివృద్ధి చేసిన ఘనత మనదే అదే ధైర్యంతో ఈసారి ఎన్నికల్లో ముందుకు సాగాలి.హుజూర్నగర్ నియోజకవర్గంలో జరిగిన ప్రతి అభివృద్ధి పనిని ప్రజలలోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత నూతనంగా నియమించిన బూత్ కమిటీ సభ్యులదే చింతలపాలెం మండలానికి నూతనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు షాదీ ఖానా ఏర్పాటుకు మార్గం సుగమం. అనుభవం ఉంది అని చెప్పుకునే వాళ్లకు మనం చేసి చూపించిన అభివృద్ధి ఒక చెంపపెట్టు కావాలి. హుజూర నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అందరికంటే ముందుగానే చింతలపాలెం మండలంలోని బుగ్గమాదారం గ్రామంలో పంచ పట్టాభిరామ స్వామి దేవాలయం సాక్షిగా ఎన్నికల ప్రచారాన్ని పూజా కార్యక్రమాల తోటి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విద్యుత్ శాఖ మంత్రి గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి గారు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి జగదీశ్ రెడ్డి గారు మాట్లాడుతూ.ఎవరికి ఓటు వేస్తే అభివృద్ధి జరుగుద్దో వాళ్లను గెలిపించాలి ఎమ్మెల్యే సైదిరెడ్డి ని మంచి మెజారిటీతో గెలిపించాలి.శ్రీరామ చంద్రుడి దీవెనలు.. ఉన్నాయి సీఎం కేసీఆర్ , మంత్రి కేటీఆర్ గారి ఆశీస్సులు ఉన్నాయి.. ప్రజల కూడా ఆశీర్వదించి గెలిపిస్తే, అభివృద్ధి కొనసాగుతుంది.బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గా మళ్ళీ మీ ముందుకు వచ్చాడు.. ఆశీర్వదించండి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా.. మొదటి ప్రచార కార్యక్రమం ఈరోజు హుజుర్ నగర్ లో ప్రారంభించారు.ఈ సందర్భంగా కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 కు 12 సీట్లు గెలిపించిన చరిత్ర మంత్రి జగదీశ్ రెడ్డి గారిది.అతి కొద్ది కాలంలో హుజుర్ నగర్ అభివృద్ధి ని పరుగులు పెట్టిస్తున్న యువ నాయకుడు, ఎమ్మెల్యే సైదిరెడ్డి ని మళ్ళీ ఆశీర్వదించాలి.ఈరోజు ప్రజలు,మహిళలు హారతులు, వీర తిలకందిద్ది విజయం సాధించాలని స్వాగతం పలుకుతున్నారు.ఆ తర్వాత. జరిగిన చింతలపాలెం మండల బూత్ కమిటీ ల సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా హుజూర్నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి గారు హాజరై ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గారు.. మాట్లాడుతూ. బుగ్గ మాదారం గ్రామంలో పోయిన సారికూడా ఇక్కడ నుంచే ప్రచారం మొదలు పెట్టినం,ఘన విజయం సాధించినాము. మళ్ళీ విజయం సాధించాలని, ఇక్కడి నుంచే మొదలు పెట్టడం జరిగింది అని అన్నారు.ఈశాన్యం మంచిది అని,చింతలపాలెం చిన్న మండలం అని ఇక్కడ ప్రచారం మొదలు పెట్టినం.గుండ్లపల్లి ముద్దు బిడ్డగా కిష్ట పట్టె కష్టాలు తెలిసిన వాడిగా సాగునీటి కోసం ఏడున్నర కోట్లు పెట్టి లిఫ్టులు రిపేర్ చేయించడం జరిగింది. ప్రతి ఒక్కరినీ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాన్నాము. ప్రజల వద్ద ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న. ఉత్తమ్ కుమార్ కు భార్యా భర్తలకు ఇద్దరికి పదవులు కావాలి తప్ప అభివృద్ధి పట్టదు, నియోజకవర్గ ప్రజలకు ఏ పని చేసిన దాఖలాలు లేవు.వచ్చే అసెంబ్లీ 2023 ఎన్నికల్లో మళ్ళీ మీ ఆశీస్సులతో భారీ మెజారిటీతో గెలిపించి మీకు సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు నూతనంగా ఎన్నికైన బూత్ కమిటీ సభ్యులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# బీఆర్ఎస్ పార్టీ పథకాలపై కాంగ్రెస్ పార్టీ నిరసన



**వలిగొండ, అక్టోబర్ 6(మనం న్యూస్):** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా అర్హులైన ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనారిటీ, బడుగు బలహీనర్గాలకు ఇల్లు ఇవ్వడంలోను మరియు దళిత బంధు, బీసీ బంధుఇవ్వడం లో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఇంటి స్థలం తో పాటు ఇల్లు కూడా ఇందిరమ్మ పథకం ద్వారా నిర్మించి ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందినది అని అన్నారు. ఈ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు కాకుండా పార్టీ కార్యకర్తలకు బంధుమిత్రులకు మాత్రమే కేటాయిస్తున్నారని, వలిగొండ పట్టణ కేంద్రంలో 10,000 పైచిలుకు జనాభా ఏడు వేల పైన ఓటర్లు గల పట్టణ కేంద్రానికి సుమారు 250 మంది అప్లికేషన్ పెట్టుకున్నారు. దానిలో 150 సెలక్షన్ చేసి 35 గృహలక్ష్మి ఇళ్లను కేటాయించడం సిగ్గుచేటని, మొదటి విడతలో కనీసం 100 ఇల్లు అయిన ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నా నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను స్థానిక పోలీసులు అరెస్టు చేసి అనంతరం సొంత పూచికతపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, బోళ్ల శ్రీనివాస్, ఉల్లిపే మల్లేషం, పబ్బు సురేందర్, మైసొల్ల లక్ష్మి నర్సు, పల్లర్ల సుధాకర్ మారగొని నరసింహ, గంజి నారాయణ , రాపోలు శ్రీనివాస్, ఎండి గౌస్, శనిగారపు పాండు, మల్లం వెంకటేష్, ఇతపు నర్సింహ్మా, బత్తిని రవీందర్, మలుగ నాగులు, దండ మల్లికార్జున్, గోగికారి వేణు, మైసోల్ల వెంకటేష్, సందాని , షర్ఫుద్దీన్, బత్తిని వెంకటేష్, ఎదురుగట్ల నరసింహ, బూడిద నర్సింహ, పొలేపాక నర్సింహ, జనగాం దశరథ, పర్వతం సాయిలు, పోలెపాక నర్సింహ, మహేష్, నరేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ ఎస్డిఫ్ మంజూరైన నిధులతో రోడ్డు కు శంకుస్థాపన



**అడవిదేవులపల్లి, అక్టోబర్ 6, (మనం న్యూస్ )** : శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి సహకారంతో %ూు ాణఖీ% నిధుల నుండి 10 లక్షలతో మంజూరైన నిధులతో బంగారికుంట తండ గ్రామ పంచాయతీలోని చింతచెట్టు తండా నుండి మంగళ్ తండా పోయే రోడ్డును శుక్రవారం సర్పంచ్ కుర్ర సుజాత శంకుస్థాపన చేసినారు.

లిఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కుర్ర కాంతి కృష్ణ కాంత్, బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, గ్రామ అధ్యక్షులు నేనావత్ శ్రీను గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకులు అజ్మీర శ్రీను,మూడవత్ బాలు, నేనావత్ స్వామి నేనావత్ బాలు, రంగా, చింటు, పూర్యా, బాసూ, సేవా, రవి పాల్గొన్నారు.

### పేదల కోసం దళిత బంధు గృహలక్ష్మి పథకాలకు ప్రభుత్వ మరో అవకాశంబీఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ,అక్టోబర్ 06మనం న్యూస్:** దళిత బంధు,గృహలక్ష్మి పథకాలకు దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులకు మరో అవకాశం ప్రభుత్వం కల్పించిందని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామాలకు చెందిన వారు ఎంపీడీవో కార్యాలయంలో పట్టణ ప్రాంతం వారు మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు ప్రభుత్వం పేదల కోసం ప్రత్యేకంగా ఈ అవకాశం కల్పించిందన్నారు.దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన వారందరికీ దళిత బంధు గృహలక్ష్మి పథకాలు అందిస్తామన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీ



**అడవిదేవులపల్లి అక్టోబర్ 6: (మనం న్యూస్) :** మండల పరిధిలోని నడిగడ్డ, నల్లమిట్ట తండా గ్రామ పంచాయతీలలో దసరా సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బతుకమ్మ చీరాల పంపిణీ కార్యక్రమం లో ఎంపీడీఓ మహమ్మద్ షరీఫ్ పాల్గొని ఆయా గ్రామ సర్పంచ్ లు తో కలిసి ఆడపడుచులకు చీరలపంపిణీ చేసినారు.గ్రామపంచాయతీలో క్రీడా మైదానాలు ఏర్పాటు చేసి వాటి సంబంధించినటువంటి దుస్తులు క్రీడా సామాగ్రి ఆటల సంబంధించిన మెటీరియల్ అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆయా గ్రామ సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శి, ప్రజా ప్రతినిధులు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆడ బిడ్డలకు పుట్టింటి గౌరవం...!

**- కళ్యాణ లక్ష్మీ, ఇతర స్కీం లతో భరోసా..!**

**-మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు**







**మిర్యాలగూడ అక్టోబర్ 06 (మనం న్యూస్)** : సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని ఆడబిడ్డల వివాహ వేడుకలకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ సహా కేసీఆర్ కిట్లు అందిస్తున్న ప్రభుత్వం ఇక్కడ ఆడబిడ్డలకు పుట్టింటి గౌరవం ఇస్తోందని మిర్యాలగూడ మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు చైతన్య అన్నారు. శుక్రవారం 6వ వార్డు ఇందిరమ్మ కాలనీలో కౌన్సిలర్ సాధినేని స్రవంతి శ్రీనివాసరావు అదే విధంగా 7, 21, 30 వార్డుల్లో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల్లో ఎక్కువ శాతం స్కీమ్ లు మహిళలకు భరోసా ఇచ్చే లక్ష్యంతో ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అంజన్ రాజు, పోలిశెట్టి దుర్గ, గాదగోని ఆండాలు, మీనారెడ్డి, మోహన్ రావు, చందన్ సింగ్, రామారావు,

# కళ్యాణ లక్ష్మి చెక్కులు, గృహలక్ష్మి పథకాల సర్టిఫికెట్లు అందజేసిన ఎమ్మెల్యే



**వలిగొండ, అక్టోబర్ 6 (మనం న్యూస్:** మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, గృహలక్ష్మి చెక్కులను అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్సులను భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పాల్గొని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులను డ్రైవింగ్ లైసెన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, మార్కెట్ చైర్మన్ పైళ్ల రాజా వర్ధన్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ లు సురకంటి వెంకట్ రెడ్డి, చిట్టెడి వెంకట్రాంరెడ్డి, స్థానిక సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్, వైస్ ఎంపీపీ బాతారాజు ఉమా బాల నరసింహ, జిల్లా నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్, ఎంపీటీసీలు పల్సం రమేష్, కుందారపు యశోద, పల్లెర్ల భాగ్యమ్మ, మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, పడమటి మమత నరేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కోనపురి కవిత, మద్దెల మంజుల, మాజీ మండల పార్టీ అధ్యక్షులు దేగల పాండు యాదవ్, కొమురెల్లి సంజీవరెడ్డి, మాదా శంకర్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. అలాగే వలిగొండలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్లో సంఘం గ్రామం గృహలక్ష్మి పథకం రూ.3'00'000 రూపాయల చెక్కును ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. అలాగే కళ్యాణ లక్ష్మి చెక్కులు కొలను నిర్మల, బోయిని కవిత అలాగే డ్రైవింగ్ లైసెన్స్ 45 మందికి ఇప్పిండం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కిసరి రాంరెడ్డి, వైస్ఎంపీపీ ఉమా బాల నరసింహ, వరికుప్పల మల్లేశ్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఉండాడి వెంకటేష్, ఉప్ప సర్పంచ్ చింతాకుల వినోద నాగరాజు, ఉండాడి సత్యనారాయణ, నోముల జంగారెడ్డి, మాజీ సర్పంచ్ కాసుల కృష్ణ, షేక్ ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం...

**- కేవలం బీఆర్ఎస్ నాయకులకు మాత్రమే అమలవుతున్న అభివృద్ధి పథకాలు...**

**- గ్రామాలలో ఎమ్మెల్యేకు నిరసన సెగలు...**



**భువనగిరి, అక్టోబర్ 6 (మనం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు, గృహలక్ష్మి, బీసీ, మైనారిటీ బంధు లాంటి పథకాలు కేవలం బిఆర్ఎస్ నాయకులకే అమలవుతున్నాయని కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి రహదారి బంగ్లాలో విలేకరుల సమావేశంలో అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా గుర్తుకు రాని సంక్షేమ పథకాలు ఎన్నికల సమయంలో ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ఈ పథకాలు కేవలం అర్హత లేని టిఆర్ఎస్ నాయకులకే ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత బంధు పథకంలో చాలా అవకతకాలు జరిగాయని గ్రామాలలో కేవలం ఇద్దరు ముగ్గురికి మాత్రమే ఇచ్చారని అన్నారు. ఈ పథకాలను ఇవ్వడానికి వెళ్ళిన ఎమ్మెల్యేను ప్రజలు నిలదీస్తున్నారనీ, గ్రామాల్లో తిరగడానికి ఎమ్మెల్యేకి ముఖం లేదని అన్నారు. కట్టిన డబుల్ బెడ్రూం లు కూడా ఇంకా ఇవ్వలేదని, అవి కూడా నిర్మాణ దశలోనే ఉన్నాయని వాటినే ప్రజలకు కేటాయించడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నామని, కర్నాటక తరహాలో మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, 500 రూపాయలకే గ్యాస్, ఇంటి ఖర్చులకు 2500 రూపాయలు ఇక్కడ కూడా అమలు చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు . ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు కూర వెంకటేశ్, దొనకొండ వనిత, కుక్కదూగు సోమయ్య, కౌన్సిలర్ సలావుద్దీన్, కోట పెద్ద స్వామి, చిక్కుల వెంకటేష్, అవేస్ చిష్తి మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి జగదీష్ రెడ్డికి డిపాజిట్ రాకుండా చేస్తాం ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నకిరేకల్, అక్టోబర్ 06,(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీలో చేరి తొలిసారిగా నియోజకవర్గానికి ఎంపి కోమటిరెడ్డి తో కలిసి వచ్చిన మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశానికి కాంగ్రెసు పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నకిరేకల్ సెంటర్ లో యేర్పాటు చేసిన మీటింగ్ లో కోమటిరెడ్డి మాట్లాడుతూ...కేసిఆర్ మోసపు మాటలతో ఎన్నికల్లో మళ్లీ గెలవాలని చూస్తున్నారని, ఈ సారి నల్గొండ జిల్లాలో 12 సీట్లకు 12 సీట్లు కాంగ్రెసు పార్టీ గెలుచుకుంటుంది అని తెలిపారు.కేటీఆర్, హరీష్ రావు హెలి కాప్టర్ లో తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ పై అబద్ధాలు చెపుతున్నారు.ఈ సారి వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గా గెలిచినట్లే , కేవలం మెజారిటీ మాత్రమే చూసుకోవాలి అని చెప్పిన కోమటిరెడ్డి కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలు విని కెసిఆర్ కి జ్వరం వస్తుంది అని విమర్శించారు.ఎన్నికలు రాగానే పదకాలు కెసిఆర్ కి గుర్తుకు వస్తాయి అని అన్నారు.నకిరేకల్ లో రోడ్డు వెడల్పు కార్యక్రమం చేసి,ఇండ్లు కూలగొట్టి నష్టపరిహారం ఇవ్వలేదు అని మేము ఆదికారంలోకి రాగానే నష్టపరిహారం మా ప్రభుత్వం చెల్లిస్తుంది అని చెప్పారు. పవర్ లేని మంత్రి జగదీశ్ రెడ్డి అని,ఈ సారి జగదీశ్ రెడ్డికి డిపాజిట్లు కూడా రావు అని విమర్శించారు.అనంతరం వేముల వీరేశం మాట్లాడుతూ...నన్ను ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ చేసిన వెంకటరెడ్డి కృతజ్ఞతలు తెలిపి,కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరికీ శిరస్సు వంచి నమస్కరించారు. నకిరేకల్ లో ప్రస్తుతం నడుస్తున్న కాంగ్రెస్ కమిటీల కిందనే పనిచేసి, అందరిని కలుపుకొని పోయి గౌరవిస్తాం అని పేర్కొన్నారు.కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా తోడుగా ఉండి,కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కమిట్మెంట్ తో పని చేస్తాను అని చెప్పారు.మధు యాష్కి మాట్లాడుతూ...మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని కాంగ్రెస్ పార్టీలోకి స్వాగతం పలికారు.కల్వకుంట్ల కుటుంబం రాష్ట్రాన్ని దోపిడికి గురిచేస్తుంది అని,కాంగ్రెస్ పార్టీని మోసం చేసిన దుర్మార్గులను ఓడించి,ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరినీ గెలిపించాలని పార్టీ శ్రేణులను కోరారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు ఫ్లాగ్ మార్చ్

**- ప్రజల యొక్క భద్రత పై భరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్**

**నల్గొండ ,అక్టోబర్ 6 (మనం న్యూస్) :** శాంతి భద్రతల పరిరక్షణకు,ప్రజల యొక్క భద్రత పై భరోసా కల్పించడానికి ఈ రోజు జిల్లా యస్.పి గారి అద్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ తో కలిసి జిల్లా కేంద్రంలోని 1 టౌన్ పరిధిలో సిఐ సత్యనారాయణ మరియు సిబ్బందితో కలిసి ఓల్డ్ సిటీ ఏరియా నందు ఈ ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ గారు మాట్లాడుతూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు భద్రత పై భరోసా కల్పించడానికి వీధుల గుండా రూట్ మార్చ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. శాంతిభద్రతలు కాపాడటానికి నిరంతరం కృషి చేస్తున్నామని అందులో భాగంగా ముందస్తు భద్రత చర్యలు చేపడుతున్నామని అందుకు ప్రజలు, ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమాండెంట్ టి.పి భాఘెల్,1 టౌన్ సిఐ సత్యనారాయణ, ఇన్స్పెక్టర్ అమర్ కుమార్ శర్మ,యస్.ఐ శంకర్, ఫోర్స్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ పార్టీలోకి భారీగా వలసలు



**పెద్ద అడిశర్లపల్లి సెప్టెంబర్:06(మనంన్యూస్)** పి.ఏ.పల్లి మండలం వద్దిపట్ల గ్రామానికి చెందిన 25మంది కాంగ్రెస్ కార్యకర్తలు రాయన బోయిన శ్రీను యాదవ్ గారి అధ్వర్యంలో ఎంపీపీ ప్రతాప్ రెడ్డి %ఉ చైర్మెన్ వల్లపురెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో రమావత్ రవీంద్ర కుమార్ చేతుల మీదగా బీ.ఆర్. యస్.పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈకార్యక్రమంలో పి.ఏ.పల్లి మండల ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి పి.ఏ.సీఎస్ చైర్మన్ వల్లపు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి, వేముల కి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు



**చిట్యాల,అక్టోబర్ 06(మనం న్యూస్ ):**వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం నకరేకల్ నియోజకవర్గం నకు తొలిసారి గా విచ్చేయుచున్న సందర్భంగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి, నకిరేకల్ మాజీ శాసనసభ్యులు వేముల వీరేశంకు, చిట్యాల పట్టణంలో కనకదుర్గ దేవాలయం సెంటర్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పంతంగి టోల్ ప్లాజా నుండి అభిమానులు భారీ ఎత్తున బైక్ ర్యాలీ చిట్యాల వరకు నిర్వహించారు. చిట్యాల పట్టణంలో అభిమానులు కార్యకర్తలు బాణాసంచా కాలుస్తూ స్వాగతిస్తూ , ఇరువురికి గజమాల వేయడం జరిగింది. అనంతరం నకరేకల్ లో జరుగుతున్న సమావేశానికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులుపాల్గొనడం జరిగింది.

# బైకును ఢీ కొట్టిన లారీ అక్కడికక్కడే మహిళ మృతి

**వలిగొండ, అక్టోబర్ 6 (మనం న్యూస్):** మండలంలోని మందాపురం గ్రామ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మహిళ మృతి చెందింది. వలిగొండ ఎస్సై ప్రభాకర్ తెలిపిన వివరాల ప్రకారం వలిగొండ పట్టణంలోని బీసీ కాలనీ చెందిన అడ్డగల్ల కిరణ్ లక్ష్మీ లు గత కొంతకాలంగా బతుకు తెరువు కోసం బీబీనగర్ మండలం రాఘవాపురం లో నివాసం ఉంటున్నారు. ఇటీవల కిరణ్ తండ్రి మృతి చెందడంతో భార్య లక్ష్మి తో కలిసి మోటార్ బైక్ పై వలిగొండ వస్తుండగా మార్గమధ్యంలో వెనక నుండి వేగంగా వచ్చిన లారీ ఢీ కొట్టింది. దీంతో కిరణ్ భార్య లక్ష్మి అక్కడికక్కడే మృతిచెందగా కిరణ్ కు గాయాలయ్యాయి. బైకును ఢీ కొట్టిన లారీ తప్పించుకొని వెళ్తుండగా నాగారం గ్రామానికి చెందిన యువకులు స్కూల్ బస్సును రోడ్డుకు అడ్డంగా పెట్టి లారీని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఎస్సై ప్రభాకర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అల్పాహారం అందించడం వలన విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెరుగుతాయి

**– జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి**

**వలిగొండ, అక్టోబర్ 6 (మనం న్యూస్):** అల్పాహారం అందించడం వలన విద్యార్థులలో ఏకాగ్రత, విద్యా ప్రమాణాలు పెరుగుతాయని జిల్లా కలెక్టరు టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం నాడు ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని వలిగొండ మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టరు ప్రారంభించారు. జిల్లా కలెక్టరు, జిల్లా రెవిన్యూ అడిషనల్ కలెక్టరు ఎ.భాస్కరరావు, ఎం.పి.పి. నూతి రమేశ్ రాజు, జడ్పిటిసి వాకిటి పద్మ, మార్కెట్ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బోళ్ల లలిత, మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్, ప్రజాప్రతినిధులు, అధికారులు విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ శుక్రవారం రాష్ట్రమంతటా ప్రతి నియోజక వర్గంలో ఒక ప్రభుత్వ పాఠశాల చొప్పున ముఖ్యమంత్రి అల్పాహారం పథకం క్రింద విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం అందించే కార్యక్రమం ప్రారంభమైనదని, ఈనెల 26 నుండి ప్రతి పాఠశాలలో అల్పాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో పలు మార్పులు తేవడం జరిగిందని, ప్రభుత్వ స్కూళ్లలో మంచి క్యాలిఫైడ్ టీచర్లు ఉన్నారని, మన ఊరు మన బడి కార్యక్రమాల క్రింద ప్రభుత్వ పాఠశాలలో 12 అంశాలలో మౌళిక వసతులతో ప్రభుత్వ స్కూళ్లు అభివృద్ధి చెందుతున్నాయని, రీడింగ్ కార్నర్స్ ఏర్పాటుతో విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ప్రయివేటు స్కూళ్ల కన్నా ప్రభుత్వ స్కూళ్లలో వసతులు ఇంకా పెరుగుతాయని, ప్రభుత్వ పాఠశాలల్లో టెక్స్ట్ పుస్తకాలతో పాటు నోట్ బుక్స్ వచ్చాయని, విద్యార్థులకు కావలసిన బుక్స్, డ్రెస్సులు ప్రభుత్వమే సమకూరుస్తున్నదని, మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం, విద్యార్థులకు కావలసిన అవసరాలను ప్రభుత్వమే అందిస్తున్నదని, రాత్రి డిన్నర్ తప్ప అన్నింటిని ప్రభుత్వమే మంచి ప్రమాణాలతో అందించడం జరుగుతున్నదని, ఇంగ్లీషు మీడియంలో కూడా బోధన ఏర్పాటు చేయడం జరిగిందని, తల్లిదండ్రులు తమ పిల్లల బాగు కోసం ఆలోచించే వసతులను ప్రభుత్వమే కల్పిస్తున్నదని, ప్రభుత్వం విద్యా రంగానికి ఇన్ని వసతులు కల్పిస్తున్నదంటే అందుకు ఒకే లక్ష్యముందని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్య పెరగాలని, ప్రభుత్వ



పాఠశాలల్లో వసతులను విద్యార్దులు అందిపుచ్చుకొని తమ విద్యా ప్రమాణాలను పెంచుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను రెగ్యులర్ గా పాఠశాలలకు పంపాలని, విద్యార్థులు కూడా క్రమం తప్పకుండా క్లాసులకు హాజరు కావాలని కోరారు. పాఠశాలల్లో అల్పాహారం ఏర్పాట్లను పరిశుభ్రంగా నిర్వహించేందుకు ఉపాధ్యాయులు తగిన శ్రద్ధ తీసుకుంటారని, ప్రతి రోజూ ఉదయం 8-45 గంటలకు అల్పాహారం అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షణ, అలింకో భాగస్వామ్యంతో దివ్యాంగ చిన్నారులకు ట్రైసైకిళ్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు పి.రమేశ్, కె.యశోద, పి.భాగ్యమ్మ, ప్రజాప్రతినిధులు, విద్యార్ధుల తల్లిదండ్రులు, అధికారులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోళ్ల ప్రక్రియను సాఫీగా జరపాలి

**– జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి**

**భువనగిరి, అక్టోబర్ 6 (మనం న్యూస్):** పత్తి కొనుగోళ్ల ప్రక్రియను పక్కా ప్రణాళికతో, సాఫీగా జరపాలని జిల్లా కలెక్టరు టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాడు కాన్ఫరెన్స్ హాలులో ఆయన మార్కెట్ కమిటీల కార్యదర్శులు, వ్యవసాయ అధికారులు, కాటన్ పర్చేసింగ్ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలతో సమావేశమై జిల్లాలో పత్తి కొనుగోళ్ల ప్రక్రియను సమీక్షిస్తూ జిల్లాలో ఒక లక్షా 2 వేల 777 ఎకరాలలో పత్తి పంట వేయడం జరిగిందని, 5 లక్షల 13 వేల 888 క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చే అవకాశం వుందని, కొనుగోళ్ల కోసం జిల్లాలోని భువనగిరి, మోత్కూర్, ఆలేరు, చౌటుప్పల్, వలిగొండ వ్యవసాయ మార్కెట్ పరిధిలలో 14 జిన్నింగ్ మిల్లులలో పత్తి కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం పత్తి క్వింటాలుకు రూ.7020/- మద్దతు ధర ప్రకటించడం జరిగిందని, ప్రభుత్వం అందించే మద్దతు ధరను రైతులు పొందేలా క్షేత్రస్థాయిలో రైతులను అవగాహన పరచాలని, రైతు ఆధార్ నెంబరు తన బ్యాంక్ ఖాతాను అనుసంధానం అయి ఉండాలని, బయో మెట్రిక్ విధానం ద్వారా జరిగే కొనుగోళ్లపై రైతులకు విశదీకరించాలని,



ఇందుకోసం వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో రైతువేదికలు, గ్రామ పంచాయితీ ట్రాక్టర్ల మైక్ సెట్లు, కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని, కొనుగోళ్ల మిల్లుల వివరాలను రైతులకు తెలియచేయాలని సూచిస్తూ మార్కెటింగ్, వ్యవసాయ అధికారుల సమన్వయ సహకారంతో పత్తి కొనుగోళ్ల ప్రక్రియ కోసం ముందస్తుగా సమావేశాలు ఏర్పాటు చేసుకొని ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ప్రణాళికతో సాఫీగా జరపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి నీలిమ, మార్కెటింగ్ కమిటీ సెక్రటరీలు పద్మజ, అంజిత్ రావు, ఎల్లయ్య, ఉమామహేశ్వర్, వహీద్, జిల్లా ఫైర్ ఆఫీసు ఫైర్మెన్ బాబు, లీగల్ మెట్రాలజీ, పోలీసు, ట్రాన్స్కో అధికారులు పాల్గొన్నారు.

## రైతులు ఆయిల్ ఫామ్ సాగుకు వైపు దృష్టి పెట్టాలి

**– తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్**

**– ఆయిల్ ఫామ్ మొక్కను నాటి నీరు పోస్తున్న ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్**



**మోత్కూర్ :** రైతులు ఆయిల్ ఫామ్ సాగు వైపు దృష్టి పెట్టాలని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు, మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని కూరాకుల హరిప్రసాద్ వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫెడ్, హార్టికల్చర్ ఆధ్వర్యంలో 50 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతు బాగుకోసం ఎన్నో పథకాలు తెచ్చారని, రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత కరెంటు ఇస్తుండడంతో వ్యవసాయం పండగలా మారిందన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం లోని ఎస్సారెస్పీ కాల్వ ద్వారా ఇప్పటికే ఆరు మండలాల్లో లక్ష ఎకరాలకు గోదావరి జలాలు పుష్కలంగా అందుతున్నాయని, మూసీ జలాలు అందించడానికి తవ్విన బునాదిగాని కాలువ గత పాలకుల నిర్లక్ష్యంతో అసంపూర్తిగా ఉందని, తాను ఆ విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి కాల్వ పూర్తి కోసం రూ.100 కోట్లు మంజూరు చేయించానని, త్వరలోనే ఆ కాలువను పూర్తి చేయించి కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన బస్వాపూర్ రిజర్వాయర్ ద్వారా బునాది గాని కాలువలో గోదావరి జలాలు పారించి మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు తీసుకవస్తానని ప్రకటించారు. రైతులను లాభసాటి పంటల వైపు మళ్లించి ఆర్థికంగా నిలదొక్కుకునేలా వాణిజ్య పంట అయిన ఆయిల్ ఫామ్ సాగును ప్రభుత్వం పలు రకాల సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహిస్తుందని, గత ప్రభుత్వాల హయాంలో ఆయిల్ ఫామ్ సాగంటేనే రైతులకు తెలియదని, ప్రస్తుతం రాష్ట్రంలో కొన్ని లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్నారని, దాన్ని ప్రోత్సహించేందుకు ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి మొక్కలు, డ్రిప్ ఇతర పలు రకాల సబ్సిడీలు అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ హెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, జాయింట్ కలెక్టర్ కె.విద్యాసాగర్, జడ్పీటీసీ గోరుపల్లి శారదసంతోష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రి మేఘారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దత్తప్పగూడెం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తే ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్



**మోత్కూర్ :** మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ నిధులతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్, గ్రామీణ పశు వైద్య ఉపకేంద్రాన్ని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ప్రారంభించారు ఈ సందర్భంగా దత్తప్పగూడెం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ కు ఆయిల్ ఫేడ్ రాష్ట్ర చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మాట్లాడుతూ 10 లక్షలతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ ను,10 లక్షలు తో నిర్మించిన పశు వైద్య ఉపకేంద్రాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు కార్యక్రమంలో జడ్పిటిసి శారద సంతోష్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి, సర్పంచ్ ఎలుగు శోభ సోమయ్య, అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా కంపెనీ అనుమతుల రద్దుకై అఖిలపక్ష బీసీ నాయకుల ముఖ్య సమావేశం



**మునుగోడు అక్టోబర్ 06(మనం న్యూస్) :** మునుగోడు మండల కేంద్రంలోని స్థానిక గార్డెన్ సత్య ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రోజున బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అఖిలపక్ష బీసీ నాయకులు ముఖ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిష్టపురం గ్రామ శివారులో ఉన్న ఫార్మా కంపెనీ అనుమతులను రద్దు చేయాలని మునుగోడు మండలంలోని చుట్టుపక్క గ్రామాలలో మండలాలలో ఫార్మా కంపెనీలకు అనుమతులు ఇవ్వకూడదని రద్దు చేయాలని కోరారు. ఫార్మా కంపెనీల వల్ల పర్యావరణ%శీ% త్రాగునీరు, సాగునీరు, పంట పొలాలు కలుషితమై ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటాయని ఫార్మా కంపెనీలు రద్దు చేయకపోతే రాబోయే రోజుల్లో అధికార ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండబోవు అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, జడ్పిటిసి నారబోయిన రవి, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు, ఎంపిటిసి భీమనపల్లి సైదులు, తాటికొండ సైదులు, పాలకూరి నరసింహ గౌడ్, ఈదులకంటి కైలాష్, వెంకన్న, విజయ్, ఎంపీటీసీ పోలగొని సైదులు గౌడ్, పాల్వాయ్ చెన్నారెడ్డి, సురిగి నరసింహ గౌడ్, యాసరాణి దినేష్, గోసు కొండ అనిల్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వెడల్పు పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రి మేఘరెడ్డి



**మోత్కూర్ :** టియుఎఫ్ఐడిసి ద్వారా నాలుగు కోట్ల రూపాయలతో మంజూరైన మోత్కూర్ మెయిన్ రోడ్డు వెడల్పు బీటీ రోడ్డు నిర్మాణం పనులను శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రి మెఘారెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రి మేఘరెడ్డి.మాట్లాడుతూ రోడ్డు వెడల్పులో ఇంకా తొలగించుకొని గృహ యజమానులు తమ గృహాలను తొలగించుకొని రోడ్డు వెడల్పు కు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి శ్రీకాంత్ వైస్ చైర్మన్ బొల్లపల్లి వెంకటయ్య వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.